COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,
తేది : 12 మార్చి, 2022.

**విశాఖ ఉక్కు ఆస్తుల విలువ మదింపు ప్రయత్నాలు విరమించుకోవాలి**
**- సిపిఐ(ఎం)**

విశాఖ ఉక్కు మరియు దాని అనుబంధ ఆస్తుల విలువను మదింపు చేసేందుకు బిడ్లు దాఖలు చేయాలని కేంద్ర ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేయడాన్ని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటి తీవ్రంగా ఖండిస్తున్నది. వెంటనే ఈ ఉత్తర్వును వెనక్కు తీసుకోవాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

గత సంవత్సరం పైగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు కార్మికులు, వివిధ సంఘాలు, సంస్థలు, ప్రజలు ఆందోళన చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం గర్హనీయం. రాష్ట్ర బిజెపి నాయకులు కేంద్ర ప్రభుత్వ వైఖరిపై రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

అధికార పార్టీ తన పలుకుబడిని ఉపయోగించి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి. దీనికి వ్యతిరేకంగా అసెంబ్లీ సమావేశాలలో తీర్మానం చేయాలి.

కేంద్ర ప్రభుత్వ ఈ వైఖరిని ఖండించాల్సిందిగా అన్ని పార్టీలను, ఇతర సంఘాలు, సంస్థలను సిపిఐ(ఎం) కోరుతున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి